సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 21, జనవరి 2025 పేజీలు - 8

# గ్రీవెన్స్ డేతో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

## జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 34 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# గణతంత్ర వేడుకలలో అధికారులు సమన్వయంగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ హన్మంతు రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి సకల సౌకర్యాలు కల్పించాలని, అదికారులు సమన్వయంగా పనిచేయాలి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. సోమవారం మినీ మీటింగ్ హాల్‌లో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై(ఏఎస్‌పి) రాహుల్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో మిగతా 2లో

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి

### - దేవాల అభివృద్ధికి 4 కోట్లు మంజూరు.. - నూతన పాలక మండలిచే ప్రమాణస్వీకారం..

### - కనగల్ జంక్షన్, తిమ్మన్నగూడేం బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన ః రోడ్డు భవనాలు, సీనిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





కనగల్, మేజర్‌న్యూస్ ః శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి ప్పటికి ఉంటుందని రోడ్డు భవనాలు,సీనిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం ధ ర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ పాలక మండలి చైర్మన్,సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక వర్గం చైర్మన్,సభ్యులు తమకి లబించిన పదవిని పదవిగా కాకుండా బాధ్యతగా చేపట్టాలన్నారు. దేవునికి సేవ చేస్తునే భక్తులకు సౌకార్యలను కల్పించాలన్నారు.దేవాలయాన్ని పరిశుభ్రంగా ఉంచే భాధ్యతను పాలకమండలి తీసుకోవాలన్నారు.దేవాలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విధంగా అన్ని ఏర్పాట్లుకు కృషి చేయాలని పేర్కోన్నారు.15 రోజుల్లో దేవాలయ చుట్టూ ఉన్న అంతర్గత పనులకు నిధులు మంజురుతో పాటు పనులను పూర్తి చేస్తామన్నారు.దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఫంక్షన్ హాల్ కళ్యాణ మండపం ఎత్తును పెంచుటకు 4కోట్ల బడ్జెటు అవసరముందని దానికి పాలక మండలి మందుకు వచ్చి తమ వంతు సహాయ సాకారలు అందివ్వాలని కోరారు.రూ.100 కోట్లు ఇది వరకే మంజురు చేసామన్నారు. అనంతరం రూ.14.5 కోట్లతో సాగర్ రోడ్డు నుంచి వయా తిమ్మన్నగూడేం, కనగల్ హైస్కూల్ వరకు బిటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసారు.కనగల్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులచే మాట్లాడుతూ త్రాగునీరు సౌకర్యం కొరకు త్వరలోనే మంచి ఫీల్టర్ పాయింట్‌ను ఏర్పాటు చేస్తామని హామి నిచ్చారు.పాఠశాలలో రాత్రి సమయాల్లో ఆసాంఘీక కార్యకలపాలకు పాత్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులకు అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్ళ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని మిగతా 3లో

### రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

# నిరంతరం కొనసాగే పథకాలు

### - పై పథకాలలో అర్హుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### - ఈనెల 21 నుండి నిర్వహించే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి



**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగే పథకాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా గతంలో ఈ పథకాలకి దరఖాస్తు చేసుకొని ఉండి, అర్హుల జాబితాలో పేర్లు మిగతా 3లో

సూర్య


## పోగొట్టుకున్న మొబైల్ బాధితునికి అప్పగించిన సిఐ



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి సర్కిల్ తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్‌ను పోగొట్టుకుని ముగ్గురు వ్యక్తులు తుంగతుర్తి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వారికి అప్పగించడం జరిగిందని సిఐడి శ్రీనివాస్, ఎస్ఐ క్రాంతి కుమార్‌లు తెలిపినారు. సోమవారం తుంగతుర్తి సీఐ డి.శ్రీను తుంగతుర్తి ఎస్ఐ ఆర్ క్రాంతి కుమార్ అట్టి మొబైల్‌ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 21 మొబైల్స్ ట్రేస్ చేసి బాధితులకు అప్పగించారు. సీఐ ఎస్ఐ మాట్లాడుతూ ఎవరిదైనా మొబైల్ పోగొట్టుకున్నా, దొంగలించబడినా వేంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా త్వరగా మొబైల్స్‌ని ట్రేస్ చేయవచ్చు అని తెలిపినారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయాలని గిరిజనుల నిరసన



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : అబద్దపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అరుగ్యారాంటిలను వెంటనే అమలు చేయాలని సింగారం తండ గిరిజనులు ప్లై కార్డులు చేతబూని నిరసన తెలియ చేశారు. రైతులకు 15000రైతు భరోసా ఇస్తామని రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేస్తామని మహిళలకు 2500ఆర్ధిక సహాయం చేస్తామని ఆసరా పెన్షన్ 4000చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని అన్నారు. ఇలాంటి అబద్దాల తో ప్రజలను నయ వంఛన.. చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పే విధంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మ శంకర్ నాయక్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుక్యా శ్రీనునాయక్, యూత్ నాయకులు నాగునాయక్, మాజీ ఎంపీటీసీ చెన్నునాయక్, గోపగాని వెంకన్న తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## రామచంద్రయ మృతికి నివాళి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : నిరుపేద చేనేత కార్మికుడు పోచం రామచంద్రయ్య మృతి చెందడంతో అతని మృతదేహంపై పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గంగుల రాములు, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఉపాది హామి పథకమును మున్సిపల్‌కు వర్తింపజేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. అధికారులు పారదర్శకంగా పనిచేసి ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా పాటుపడాలన్నారు. మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు. సమావేశానికి ముందుగా మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద ఉన్న మినీ స్టేడియంలో ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించడంకు రెండు లక్షల రూపాయలు కేటాయించుటకు సమావేశంలో తీర్మా నించారు. చెరువు కట్ట వద్ద గల ప్రదేశంలో ఇరిగేషన్ అనుమతితో అమరవీరుల స్మారక స్థూపాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పదవి కాలం ముగియపోతున్న మున్సిపల్ పాలకవర్గంను సన్మానించారు. అనంతరం దాచారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం చేయనున్న అంగన్ వాడి భవనమునకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ వైస్ చైర్మన్ వెంకటయ్య వార్డు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన మడిలో... జ్ఞాపకాల జడిలో



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్ర పరిధిలోలోని తంగడపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల 2003-04 బ్యాచ్ కు చెందిన పూర్వవిద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లిలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరయ్యారు. ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం అనంతరం యోగాక్షేమలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. స్వర్గస్తులైన గురువులు, తోటి మిత్రులకు నివాళులర్పించారు. అనంతరం నాటి గురువులు అక్కినపల్లి పట్టాభి రామారావు, ఎం.ఆంజనేయులు, కె.మల్లీశ్వరి, బాతరాజు అంజయ్య, కానుగుల వెంకటయ్య, ఎం.యాదగిరి, జి.రంగయ్య, మోహన్ రెడ్డి, కే బిక్కు, కేఎల్ఎం చార్యులు, దేవేందర్ రెడ్డి, పార్థసారథి,కే శివ జ్యోతి, కమలాదేవి, వెంకట ముత్యాలు, విజయశ్రీ,శ్రీనివాసు, బొడ్డు ముత్యం, మచ్చేందర్‌లను సత్కరించారు. జ్ఞాపికలు అందజేశారు. సహాపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలే చిరంజీవి, గుమ్మడి మహేందర్, బొమ్మ కంటి కిషోర్, కద్దాల శ్రీను, ఊదరి రవి, ఊదరి కిషోర్, పరకాల సురేష్ తదితరపూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రాల ఆవిష్కరణ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాజన్న సైన్యం ఆధ్వర్యంలో పంతంగి రాజీవ్ స్మారక భవన్ వారి సహకారంతో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రాలను సోమవారం కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతలో క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో వాలీబాల్ టోర్నమెంట్ శ్రీకారం చుట్టిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడలు ప్రారంభం జనవరి 21 నుండి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం జనవరి 26న ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కంచరకుంట్ల రాంరెడ్డి, పెద్దగోని రమేష్, బొబ్బిళ్ళ మురళి, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బోయ వెంకట్, కడగంచి అన్వేష్, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూర్పుంటి వంశీ, బోయ రాజు, బోయ అరవింద్ పాల్గొన్నారు.

## గోర్ బోలిని రాజ్యాంగం 8 షెడ్యూల్లో చేర్చాలి

### రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ రాజేష్‌నాయక్



భువనగిరి, మేజర్‌న్యూస్ : గోర్ బోలిని రాజ్యాంగం 8 షెడ్యూల్‌లో చేర్చాలని, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ రాజేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 16 కోట్ల మంది మాట్లాడే గోర్ బోలిని రాజ్యాంగం 8 షెడ్యూల్లో చేర్చాలని,అదేవిధంగా గిరిజన నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి 15వ తారీఖున జరిగే సేవాలాల్ జయంతి పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో గిరిజనులు సత్తా చాటి ఏకతాటిపై వచ్చి ప్రభుత్వాన్ని బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు నాయక్, పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్, ఉద్యోగాల సంఘ జిల్లా నాయకులు నరసింహ నాయక్, జిల్లా నాయకులు, దేవేందర్ నాయక్ గుగులోత్ హచ్చు నాయక్, నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలలో అధికారులు సమన్వయంగా పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్‌ను అను సరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొం దేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి,ఆర్డిఓ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామాంజులా రెడ్డి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ చేయుత



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండలం పరిధిలోని పీపల్ పహాడ్ గ్రామనికి చెందిన పెరికేటి వరుణ్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆదివారం మరణించారు. ఈ సందర్బంగా భారత రాష్ట్ర సమితి పీపల్ పహాడ్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి 14,500 రూ. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి, మండల ఉపాధ్యక్షులు మెట్టు మహేశ్వర్ రెడ్డి, నాయకులు చిర్క అశోక్ రెడ్డి, దోసపాటి అశోక్, బత్తుల మల్లేష్,తాళ్ల రమేష్, రోషనగారి ఎల్లేష్,నవీన్,శంకరయ్య, యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఎవరు అధైర్య పడోద్దు

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు

### బర్రె జహంగీర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రతి పక్ష పార్టీలు బీఆర్ఎస్ ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మి ఆందోళన చేందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని, చివరి లబ్ధిదారుల వరకు అందిస్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని వివిధ వార్డులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలపై జరుగుతున్న సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డులు అందరికీ ఇవ్వరని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న పదేండ్లలో ఏ ఒక్కరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. తాము ఇప్పుడు ఇస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితా, కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల చేరికలకు దరఖాస్తులు కూడా స్వీకరించేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. ఇప్పటికే, గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఈనెల 26న ప్రారంభించే నాలుగు పథకాలపై 21 నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయాలు ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎండీఓ కార్యాలయంలో గల దరఖాస్తులను పరిశీలించాకే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటిస్తారని ఆయన ప్రజలకు వివరించారు. ఆయన వెంట ఉడుత రమేష్, ఎండీ ఇఫ్తార్, ఆర్పీ బోయిని ధనలక్ష్మి, సర్వే సిబ్బంది, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### టిఆర్ఎస్ నాయకులారా

# తప్పుడు ప్రచారాలు మానుకోండి

### – బర్రె నరేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ : గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను, రైతులను పట్టించుకోని నాయకులు నేడు ప్రజల చేత అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే, జీర్ణించుకోలేక తలతిక పనులు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, రైతుల కోసం నిత్యం శ్రమించే పార్టీ అని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ నాయకులు పేద ప్రజలకు ఇవ్వాల్సిన రేషన్ కార్డులు తమ కాంగ్రెస్ పార్టీ ఇస్తుంటే ఓర్వలేక గగ్గోలు పెడుతున్నారని, కానీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్, ఇందిర మైండ్‌లో ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఇప్పటికే చాలా వరకు అమలు చేసిందని, రెండు లక్షల రైతుల రుణమాఫీ చేసిందని, తెలంగాణ ఆడపడుచులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, గ్యాస్ పై సబ్సిడీ ఇస్తుందని, రాజు ఆరోగ్య శ్రీ కింద పది లక్షలు పెంచిందని, ఇలా అనేక హామీలను నెరవేరుస్తున్నమని తెలిపారు. ఇది చూసి ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీ, ఎక్కడ ప్రజలలో తమ స్థానం ఉండబోదని గ్రహించి, చిల్లర పనులు చేస్తున్నారని ఆరోపించినారు. రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంత అవుతుందని తెలిపారు. త్వరలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ఇంటింటికి తీసుకెళ్తామని తెలిపారు.

# నిరంతరం కొనసాగే పథకాలు

*(మొదటిపేజీ తరువాయి)*

లేనట్లయితే ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో గ్రామ సభల నిర్వహణ విషయమై ఆమె మాట్లాడుతూ గ్రామ సభలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించే విషయాన్ని టాం టాం చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామ సభలలో టెంటు, కుర్చీలు, తాగునీరు, పరిసరాలను శుభ్రత, ప్రజా పాలన గ్రామసభలు పేరుతో గ్రామసభలు నిర్వహించాలని, అవసరమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, స్టేషనరీ, ఇతర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే ఆయా పథకాల కింద అర్హులైన జాబితా కాపీలు సిద్ధంగా ఉంచుకోవాలని, గ్రామసభలలో ఈ అన్ని పనుల బాధ్యత ఎంపీఓలపై ఉందని చెప్పారు. అన్నీ పథకాలకు సంబంధించి టాకింగ్ పాయింట్స్‌ను అలాగే, ఆయా పథకాల కింద అర్హుల జాబితాను గ్రామ సభలో ప్రజలకు చదివి వినిపించి గ్రామసభ ఆమోదం పొందాలని అన్నారు. గ్రామ సభలలో తీర్మానం నమోదు చేయడం, అలాగే ఆ తీర్మానాలన్నింటినీ భద్రపరిచే బాధ్యత, డేటా ఎంట్రీ ఎంపిడిఓ బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామ సభల సందర్భంగా ఆయా పథకాల కింద ప్రజలు ఎలాంటి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల బృందాలు స్వీకరించాలని, ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. రైతు భరోసా పథకంలో భాగంగా గ్రామ సభలలో వ్యవసాయ యోగ్యం కానీ, అర్హతలేని జాబితాను చదివి వినిపించాలని చెప్పారు. అలాంటి వాటిపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే నమోదు చేసుకొని గ్రామసభ తీర్మాణం మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎంపీడీవో లాగిన్ ద్వారా జిల్లా స్థాయికి, తద్వారా రాష్ట్ర స్థాయికి పంపించాలని, ఇదివరకే ఉన్న రేషన్ కార్డులలో కొత్తగా పేర్లను జోడించేందుకు తహసిల్దారు లాగిన్ ద్వారా డిఎస్ఓ, జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్రస్థాయికి పంపించాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లాలో పేర్ల జోడింపుకు సుమారు 77000 దరఖాస్తులు లాగిన్‌లో ఉన్నాయని, వీటన్నింటిని గ్రామసభలలో చదివి వినిపించి ఒకవేళ ఎవరైనా లేనట్లయితే గ్రామ సభ ఆమోదంతో అలాంటి పేర్లు తీసివేయాలని చెప్పారు. అలాగే రేషన్ కార్డుల కోసం ఎవరైనా దరఖాస్తు ఇస్తే తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించాలని, ఇందులో ఇల్లు నిర్మించుకునేందుకు జాగా ఉండి అర్హత ఉన్న వారి జాబితా, జాగా లేక ఇందిరమ్మ ఇల్లు పొందేందుకు అర్హత ఉన్న వారి జాబితాలను వేరువేరుగా చదివి వినిపించాలని చెప్పారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు ఇస్తే స్వీకరించాలని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రాష్ట్రస్థాయి నుండి వచ్చిన అర్హుల జాబితాను చదివి వినిపించాలని, ఒకవేళ ఈ పథకం కింద అర్హుల జాబితాలో పేర్లు ఉండి ఎవరికైనా భూమి ఉన్నట్లు తెలిసి అభ్యంతరాలు వస్తే అభ్యంతరాలను స్వీకరించి పది రోజుల్లో వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటిని సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచొద్దని, జిల్లా స్థాయి ఫిర్యాదులు జిల్లా స్థాయిలో పరిష్కరించాలని, ఒకవేళ రాష్ట్ర స్థాయికి పంపించేవి రాష్ట్ర స్థాయికి పంపించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందుగా అన్ని బృందాలకు వెంటనే శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని, గ్రామ సభలలో కొత్త దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, గ్రామ సభల సందర్భంగా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి గ్రామ సభల నిర్వహణలో ఏలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, డి ఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ఉన్నారు. కాగా ఈ సోమవారం 105 మంది దరఖాస్తుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి..

*(మొదటిపేజీ తరువాయి)*

విమర్శించారు.ఇప్పుడు తమ ప్రభుత్వం 40 లక్షల కార్డులు మంజురు చేసి అర్హులకు ఇవ్వనున్నట్లు తె లిపారు.కార్యక్రమంలో ధర్వేశిపురం పాలక మండలి చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఆర్డీవో అశోక్‌రెడ్డి,తహాసీల్దారు పద్మ,ఎండోమెంటు ఏసీ భాస్కర్, ఆర్‌అండ్‌బీ అధికారులు దినేష్‌రెడ్డి,మంజల,నాయకులు మాజీ జడ్పీటీసి నర్సింగు శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి,బిక్షం యాదవ్, భారత వెంకటేశం, ఓర్సు పెంటయ్య,మాజీ ఎల్లమ్మ ఆలయ చైర్మన్లు,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

### ఎస్వీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# బాధితుడికి బియ్యం నగదు పంపిణీ



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని చైతన్య కాలనీలో నివాసం ఉంటున్న కాసర్ల సత్యనారాయణ వృత్తిరీత్యా ఆటో కార్మికుడిగా జీవనం కొనసాగుస్తున్నాడు.కాగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యనారాయణకు కాలువిరిగి సర్జరీ కావడంతో కుటుంబం గడవటం ఇబ్బందిగా మారడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ఎస్వీ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ద్వారా బాధితుడైన సత్యనారాయణ కుటుంబానికి 50 కేజీల బియ్యం, 2 వేల నగదును సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఆదుకోడం, సాటిమనిషికి సాయం చేయడంలో ముందు ఉండే వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి అడుగుజాడల్లో నడస్తూ చేయూతనందిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరు అవకాశం ఉన్నంత వరకు నలుగురికి సహాయం చేయడానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఎస్వీ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సులువ చంద్రశేఖర్,పిల్లి శివశంకర్,పార సాయి, దగ్గుపాటి బాబురావు,రెడపంగు రాము, కస్తాల రవీందర్,కస్తాల సైదులు,పగిడి నాగేంద్రబాబు, వుండేటి కిషోర్, నాగన్న, నవీన్,ఇంజమూరి జయంత్ పాల్గొన్నారు.

# అర్హుల జాబితా ఆమోదం కోసం వార్డుల వారీగా వార్డు సభలు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః రాష్ర్త ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల అర్హుల జాబితా సిద్ధం చేసి వార్డు సభల ఆమోదం కోసం మున్సిపాలిటి పరిధిలో వార్డుల వారీగా వార్డు సభలు ఈ నెల 21నుండి 24 వరకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 21న 1వ వార్డు నుండి 7వ వార్డు వరకు,22న 8వ వార్డు నుండి 14వ వార్డు వరకు,23న 15వ వార్డు నుండి 21వ వార్డు వరకు, 24న 22వ వార్డు నుండి 28వ వరకు వార్డు సభలు జరుగుతాయని కమిషనర్ తె లిపారు.


సూర్య



# నేటి నుంచి మండల వ్యాప్తంగా గ్రామ సభలు

## గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపిడిఓ టీ.శాంత కుమారి




మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు పరచడానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం నుంచి శుక్రవారం వరకు మునుగోడు మండలంలో గ్రామ సభలు ఉంటాయని మండల అభివృద్ధి అధికారి టి.శాంత కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామ సభలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆయా గ్రామాలకు కేటాయించిన టీం అధికారులు పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ గ్రామ సభలలో లబ్ధిదారుల ఎంపిక నివేదికలను ఆయా గ్రామాల టీములు సభ్యులు చదివి గ్రామాల ప్రజలకు చదివి వినిపిస్తారని పేర్కొన్నారు.ఆయా గ్రామాల ప్రజలు ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభల్లో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ పిలుపునిచ్చారు.

# శ్రీస్వామి అయ్యప్ప ట్రస్ట్ నుంచి నలుగురు సభ్యుల తొలగింపు

## ట్రస్టు చైర్మన్ బెలిదె శ్రీనివాసులు



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః శ్రీ అయ్యప్ప స్వామి ట్రస్ట్ నియమ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఆలయం ట్రస్ట్ సభ్యులైన యర్రంశెట్టి ఉపేందర్, కొండ్లె రంగయ్య, అంతటి విజయ్ కుమార్, వెంపటి పురుషోత్తంలను ట్రస్ట్ నుండి తొలగిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ బెలిదె శ్రీనివాసులు తెలిపారు. సోమవారం శ్రీస్వామి అయ్యప్ప దేవాలయం, శ్రీస్వామి అయ్యప్ప భజన మండలి ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం జరిగిన ట్రస్ట్ సభ్యుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ట్రస్ట్ నియమనిబంధనలకు విరుద్ధంగా, దేవాలయ అభివృద్ధికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించారని మెజార్టీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారని వివరించారు. సభ్యుల ఆమోదంతో నలుగురు సభ్యుల ప్రాథమిక సభ్యత్వం రద్దు చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించినట్లు చెప్పారు. పేద విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ, హెల్త్ క్యాంప్‌ల నిర్వహణ చేయాలని కూడా తీర్మానించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ కార్యదర్శి ఎల్గూరి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, జెపిటి స్వామి, సంపత్ స్వామి, భాస్కరాచారి పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ధర్నా

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ ః కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై సుమారు 5లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వృత్తిలో విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నప్పటికి బ్రతుకుతెరువు కోసం ధైర్యం చేసి వృత్తిని కొనసాగిస్తున్నారని, గత ప్రభుత్వాల కంటే కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తుదేమో అని గంపెడు ఆశతో ఎదురు చూస్తున్నారని చెప్పారు. వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సెప్టీ కిట్టును ప్రభుత్వం ఇస్తుందని అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు రాష్ట్రంలో 2లక్షల 50వేల మంది ఉంటే 10వేల మందికి మాత్రమే పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏడాది కాలంలో చనిపోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 7కోట్ల 95లక్షల రూపాయలు ఇప్పటి వరకు బాధితులకు అందలేదన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అబ్బగాని బిక్షం, గునగంటి కృష్ణ, బత్తుల జనార్ధన్, జెరిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, బట్టిపల్లి నాగమల్లయ్య, అబ్బగాని కాశయ్య, మండవ సైదులు, బెల్లంకొండ ఇస్తారి, సోమగాని మల్లయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్, బోడ సైదులు, బోడ పరుశరాములు, గుండగాని శ్రీనివాస్, డొనేటి పిచ్చయ్య, అనంతుల చంద్రయ్య, బత్తిని నరేష్, పుట్ట చంద్రయ్య, సిగ యాదయ్య, గడ్డం ఎల్లమ్మ, బూర సైదమ్మ, యర్రగాని అనసూర్య, పసునూరి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తొండ ప్రభుత్వపాఠశాలలో ఎమ్మెల్యే అకస్మిక తనిఖి



తిరుమలగిరి మేజర్ న్యూస్:- తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ ను ఎమ్మెల్యే మందుల సామేల్ అకస్మిక తనిఖి చేశారు. అనంతరం విధ్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణి చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ విధ్యార్థులు 10వ తరగతిలో అధిక మార్కులు సాధించాలని సూచించారు. తిరుమలగిరి మండలంలోని విధ్యార్థులు 30 సంవర్సరాలుగా ఎదురుచూస్తున్న జూనియర్ కళాశాల ఏర్పడిందని వచ్చే విధ్యాసంవత్సరంలో విధ్యార్థలందరూ జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. త్వరలో తోండ గ్రామంలో 300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈవో శాంతయ్య,దామెర శ్రీనివాస్,మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్,పట్టణ అధ్యక్షులు వీరేష్,అంబెద్కర్,ఉపాధ్యాయులు,విధ్యార్ధులు తదితరులు పాల్గోన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యం

## - ప్రతి ఆవాసము నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్డు, బీటీ రోడ్లు - ఇది కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం.. - ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని మాల్ గోడకొండ్ల, వీటి నగర్ గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, సీసీ రోడ్డు నిర్మాణ పనులను దేవరకొండ ఎమ్మెల్యే.నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే. మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధియే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్డు, బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే జరుగుతుందని, అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. మాల్, వెంకటేశ్వరనగర్, గోడకొండ్ల గ్రామంలో పలు రోడ్ల, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మదనాపురం గ్రామ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,పాలక వర్గ చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొండూరు భవాని పవన్ కుమార్, రవి నాయక్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజి జడ్పీటీసీలు హరి నాయక్, జంగటి నర్సింహా, మాస మంజుల భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి. వెంకటయ్య, మండల నాయకులు దోతి రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్ మద్దెల కృష్ణ, నర్శి రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కొండల్ యాదవ్, మాజి సర్పంచులు ముచ్చర్ల. యాదగిరి, రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు వెంకట్ నర్సింహ రెడ్డి, పాలకూర్ల కృష్ణ, శేఖర్ ఇమ్రాన్, రషీద్, వహీద్, కొడుదుటి జంగయ్య, గ్యార యాదయ్య, గ్యార మహేష్, మహేష్ గౌడ్, తలారి శ్రీను, ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘం అధ్యక్షులు,పార్టీ శ్రేణులు, ఎంఈఓ, పంచాయతీ సెక్రెటరీ పద్మ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# వీరశైవ లింగాయత్ సంఘం మండల అధ్యక్షుడిగా కొన్నే రమేష్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా వీరశైవ సమాజాము లింగాయత్ ప్రతినిధులు యాదగిరిగుట్ట మండలంలోని వీరశైవులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్షుడిగా కొన్నే రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు కడపల సాంబయ్య, జిల్లా అధ్యక్షులు జిలుగు అడివప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి మల్లప్ప, కోశాధికారి సంకూరి వీరకుమార్, మోటకొండూరు మండల అధ్యక్షులు ఆకుల కోటేశ్వర్ సమక్షంలో యాదగిరిగుట్ట మండలం వీరశైవ లింగాయత్ ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా శంకు కోటేశ్వర్, మండల అధ్యక్షులుగా కొన్నే రమేష్, ఉపాధ్యక్షులుగా అంబేద భవానందం, యాలాల నవీన్, మండల ప్రధాన కార్యదర్శిగా బద్ద అమర్‌నాథ్, సహాయ కార్యదర్శులుగా లింగాపురం నాగేందర్, కనకంటి నగేష్, మండల కోశాధికారిగా ఆలూరు ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీకి మండలం నుండి బద్ద వైద్యనాథ్, విభూతి మురళి, సోషల్ మీడియా, లీగల్ అడ్వైజర్ కనకంటి సోమేశ్, కార్యనిర్వహణ పర్యవేక్షణ కమిటీ అంబేద రాజేష్, యాలాల సోమేశ్, కొన్నే అరుణ్, ఆలూరి నాగార్జున, బద్ద విశ్వనాథ్ ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు. యాదగిరిగుట్టలో వీరశైవ సత్రము బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు కృషి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జీలుగు అడివప్ప, జిల్లా గౌరవాధ్యక్షులు, మండల అధ్యక్షులు యగు శివ కడపల సాంబయ్య, కొన్నె రమేష్ తదితరులు మాట్లాడుతూ గురు బసవేశ్వర విగ్రహము రాయగిరి రైల్వే స్టేషన్ నుండి యాదగిరిగుట్ట పట్టణము రహదారి పై ఏర్పాటు చేయుటకు సహకరించవలసిందిగా విన్నవించుకొనగా రమేష్ పూర్తి బాధ్యతలతో వెంటనే బసవేశ్వర విగ్రహం ఏర్పాటు చేయుటకు శాయా శక్తి మేరకు విగ్రహము ఏర్పాటు చేసి యాదగిరి గుట్ట పట్టణానికి అందిస్తానని తెలియజేసినారు. అలాగే వీరశైవ సమాజం యొక్క సత్రం కావాలని ఇందుకు సహకరించవలసిందిగా మండల కార్యవర్గానికి కోరగా జిల్లా కార్యవర్గ గౌరవాధ్యక్షులు కడపల్ల సాంబయ్య, కొన్ని రమేష్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు జీలుగు అడివప్ప సూచించగా వారు యాదగిరిగుట్ట యందు స్థలము సేకరణ సత్రము నిర్మాణము వివిధ మండలాలకు చెందిన లింగాయతుల కార్యవర్గాలతో జిల్లా కమిటీ ద్వారా సంప్రదించి మన తెలంగాణ రాష్ట్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో తెలంగాణ రాష్టానికి సంబంధించిన వీరశైవులకుఉపయోగపడే విధముగా సత్రము నిర్మాణము చేయగలమని వారు ప్రతిజ్ఞ చేసినారు.

# జాతీయ భద్రత వారోత్సవాలు



కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ రహదారి భద్రత మహోత్సవంలో భాగంగా యూనిట్ ఆఫీస్ కోదాడలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయంకు వచ్చిన వాహన చోదకులతో రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడుపు రాదని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాలను అధిక స్పీడ్‌తో ఓవర్ లోడ్‌తో నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కార్యాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశలకు దరఖాస్తుల స్వీకారం

**విద్యారాణి**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిపోయిన ఖాళీలలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఎస్సీ గురుకులంలోని గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఇలలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థులనుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఎస్టీ గురుకులంలోని ఖమ్మం, పరిగి ఎస్ఓఇలలో 8వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఎస్సీ గురుకులంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది. పైన పేర్కొన్న అన్ని ప్రవేశ పరీక్షలకు ఆసక్తి కలిగిన విద్యార్థులు మీ యొక్క దరఖాస్తుని https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలి. పైన పేర్కొన్న అన్ని ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు రుసుము రూ.100, దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ : 01.02.2025, అన్ని పరీక్షలకు పరీక్ష నిర్వహణ తేదీ : 23.02.2025.

***దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి :***

1.కులము సర్టిఫికేటు నెంబరు, 2.ఆదాయము సర్టిఫికేటు నెంబరు, 3.ఆధార్ కార్డు నెంబరు, 4.బర్త్ సర్టిఫికేట్, 5.విద్యార్థి ఫోటో. సర్టిఫికెట్స్ సత్వర జారీ కోసం జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏర్పాటు చేయబడినది అని, ఆసక్తి గల ప్రతి ఒక్క విద్యార్థి దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ యాదాద్రి జోనల్ ఆఫీసర్ ఎస్.విద్యా రాణి ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ సంస్థలో ఆర్టిజన్స్ కార్మికులను కన్వర్షన్ చేయాలి

## ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : విద్యుత్ సంస్థలోపని చేస్తున్న ఆర్టిజన్స్ ను రెగ్యులర్ పోస్ట్ లోకి కన్వర్షన్ (మార్పు) చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వానికి కోరారు. ఆర్టిజన్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు నల్లగొండ విద్యుత్. ఎస్ఈ కార్యాలయం ముందు ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న నేటికి పర్మనెంట్ కాకపోవడం విచారకరమని అన్నారు.2017 సంవత్సరంలో 23667 మందినీ పర్మనెంట్ చేసినామని గత ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా చెప్పినప్పటికి విద్యుత్ సంస్థ స్టాండింగ్ ఆర్డర్స్ సర్వీస్ రూల్స్ తెరపైకి తెచ్చి పెర్మినెంట్ చేయకుండా నేరుగా వేతనాలు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించి ఆ ప్రక్రియ పూర్తి చేయకుండా మధ్యలోనే ఆపేసిందని ఆరోపించారు ఉన్నత న్యాయస్థానం కార్మిక చట్టాల ప్రకారం విద్యుత్ సంస్థలో విలీనం తప్పు కాదని చెప్పిన కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. వేతనాలు మాత్రమే పెంచి మిగతా డిమాండ్స్ అన్ని వదిలేసారని విమర్శించారు. ప్రస్తుతం ఆర్టిజన్ కార్మికులను ప్రభుత్వం విద్యుత్ సంస్థలో విలీనం చేయడం ద్వారా ఏలాంటి ఆర్థిక భారం పడదని గత ఎన్నికల ముందు ఈ ప్రభుత్వం ఆర్టిజన్స్ కు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే వివిధ సబ్ స్టేషన్లలో కార్మికుల తక్కువగా ఉండి పని భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ మురళి జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సలీం పాష జిల్లా కన్వీనర్ పి శేఖర్ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి డివిజన్ కార్యదర్శి వీ లెనిన్ ఆర్టిజన్స్ యూనియన్ జిల్లా నాయకులు జే.లింగస్వామి లింగారెడ్డి ఉమాదేవి రమ అరుణ నాగమణి యాదయ్య శైలజ సైదులు చంద్రమౌళి యాదగిరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం నూతన ఎస్ఐగా అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# కంకణాల వివాహ వేడుకకు కేటీఆర్‌కి ఆహ్వానం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : కంకణాల వారి ఇంట 2025 ఫ్రిబ్రవరి 02 న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి కుమార్తె సౌమ్య అనిల్ వెంకట్ రెడ్డిల వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదిం చాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావుకి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి వివాహ శుభలేఖను అందజేశారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, నాంపల్లి మాజీ ఎంపీపీ ఎడుదొడ్ల రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



సూర్య

21-01-2025 మంగళవారం

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు



పాలకవీడు,మేజర్‌న్యూస్ః మండ లంలోని వివిధ గ్రామాల్లోని అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఎన్.వి సుబ్బారావు అధికారులను కోరారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్,మాజీ జడ్‌పిటిసి మోతీలాల్‌నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మీనరసింహారావు, వివిధ గ్రామశాఖల కాంగ్రెస్ నాయకులతో కలసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డుల అర్హుల ఎంపిక పై ఎంపిడివో లక్ష్మీతో చర్చించారు.అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమపథకాలు పేదలందరికి అందే విధంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లినట్లు తెలిపారు.కొత్త రేషన్‌కార్డుల విషయంలో ఎలాంటి అపోహాలు వద్దని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేతో పాటు రేపు జరగబోయే గ్రామసభల్లో అర్హులను గుర్తించి వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు అందించే ఉపాధిహామీ పనిదినాల ఆధారంగా ఎంపిక చేస్తున్న ప్రక్రియను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన పేదలందరిని గుర్తించే విధంగా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని కోరారు. గ్రామ స్థాయిలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్ద న్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మీసాల ఉపేందర్,నీమానాయక్,శ్రీకాంత్,శేషు, భూషిపల్లి వెంకటరెడ్డి,మునగాల భాస్కర్‌రెడ్డి, నగేష్,యాతం శ్రీను పాల్గొన్నారు.

# ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డుకు చెందిన అడ్వకేట్ చక్రాల వెంకటేశ్వర్లు తల్లి చక్రాల రాములమ్మ ఇటీవల మృతిచెందడం జరిగింది. సోమవారం జరిగిన సంతాప కార్యక్రమంలో నియోజక వర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా,గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్‌లు రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినంతరం వెంకటేశ్వర్లకు ప్రగాడ సానుభూతిని తెలియ జేశారు.కార్యక్రమంలో అడ్వకేట్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,పద్మావతిరెడ్డిలు ప్రజాప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో నియోజకవర్గంలో వెయ్యి కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి ఛాయాచిత్రములతో,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఓయూ



జేఏసి నాయకులు, టిపిసిసి జాయింట్ సెక్రటరీ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం పట్టణంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, మంజూనాయక్,దొంగరి వెంకటేశ్వర్లు,గల్లా వెంకటేశ్వర్లు, కారింగుల వెంకటేశ్వర్లు,ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి,కుక్కడపు మహేష్,కోలపూడి యోహాన్, కోడి ఉపేందర్,సుదర్శన్,బెల్లంకొండ గురవయ్య,భాస్కర్‌నాయక్, చిరంజీవి, గణేష్, రాము పాల్గొన్నారు.

# పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఐడి కార్డులు అందజేత




సంస్థాన్ నారాయణపురం మేజర్ న్యూస్ః నారాయణపురం మండల ఉపాధ్యాయులకు ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం పిఆర్‌టియుటిఎస్ నారాయణపురం మండల శాఖ అధ్వర్యంలో స్థానిక జైహిందు ఫంక్షన్ హాల్‌లో నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి విచ్చేసి వారి చేతుల మీదిగా ఉపాధ్యాయులకు ఐడి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతుల మధుసుదన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఉమ్మ డి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహ్మా రెడ్డి, మాజీ అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్, నారాయణపురం మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్, గెజిటేడ్ ప్రధానోపాధ్యాయులు ఉదయ, వేణుగోపాల్, సురేందర్ రెడ్డి, ఉష, పిఆర్‌టియుటిఎస్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు నంద్యాల చలపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోర్నాల రాము, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కాలం అనిల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ



సంస్థాన్ నారాయణపురం మేజర్ న్యూస్ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులో పేర్లు రానిలేదు అని ఎవ్వరు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని సీఎం వెనుముల రేవంత్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు గ్రామసభల ద్వారా నాలుగు గ్యారెంటీ పథకాలను లబ్ధి పొందాలని అధికారులకు సహకరిస్తూ ప్రజులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రభుత్వ అధికారుల దగ్గరికి వెళ్ళి గ్యారెంటీ పథకాలను పోందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహ్మా, సీనియర్ నాయకులు జక్కిడి బాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు వడ్త్యా జగ్రం, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, సరిపల్లి సత్యనారాయణ, ఈద శంకరయ్య, రేవనపల్లి బిక్షపతి, వడ్ద్య రాజు, ఉప్పల రాజయ్య, రాసమల్ల గాలయ్య పాల్గోన్నారు.

# వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

## ఇన్‌స్పెక్టర్ ఆదిత్య




సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్క వాహనదారుడు వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆదిత్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దమ్మ గుడి ఫ్లైఓవర్ వద్ద కళాబృందంచే పాటల రూపంలో వాహనచోదకులకు రోడ్డు ప్రమాదాలపై, వాహనం నడుపు సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలను డ్రైవ్ చేయరాదన్నారు. ఓవర్‌టేక్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, ఓవర్‌స్పీడ్, ఓవర్‌లోడ్‌తో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు వివరించారు. వాహనదారుల నిర్లక్ష్యంతోనే రోజురోజుకు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, సతీష్, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# పనులను పరిశీలించిన పటేల్ రమేష్‌రెడ్డి





చివ్వెంల, మేజర్‌న్యూస్ : చివ్వెంల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకులాల పాఠశాల, జూనియర్ కళాశాలను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సోమవారం సందర్శించారు. స్కూల్ మరమ్మత్తులకు సంబంధించి టాయిలెట్స్, డ్యూయల్ బేంచెస్, డార్మెంట్స్ రూమ్స్, డ్రైనేజీ మొదలగు పనులను పరిశీలించి ఎస్టిమేషన్ చేసి త్వరలో పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఆయన వెంట సువెన్ ఫార్మాసిటికల్ ప్రతినిధుల బృందం పాల్గొన్నారు.

# పోలీసు క్రీడాకారుల ఎంపిక

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రస్థాయి స్పోట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025కు 5వ జోనల్ పోలీస్ క్రీడాకారుల ఎంపిక సూర్యాపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ క్రీడాపోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలకు సోమవారం ఎంపిక చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు ఎంపిక క్రీడలకు అడ్మిన్ అదనపు ఎస్పీ నాగేశ్వర్ రావు, ఎఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డిలు పర్యవేక్షించారు. జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన సూర్యాపేట, నల్లగొండ జిల్లాల పోలీసు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, కోకో జట్టు, జావెలిన్‌త్రో, హైజంప్, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్, ఫుట్‌బాల్, బ్యాట్మెంటెన్, పరుగు పందాలు, టగ్ ఆఫ్ వార్ పోటీలకు జట్లు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ నరసింహాచారి, నల్గొండ ఆర్‌ఐలు హరిబాబు, శ్రీనివాస్, ఆర్‌ఎస్సైలు సురేష్, రాజశేఖర్, ఎం అశోక్, కె అశోక్ పాల్గొన్నారు.

### తెలంగాణ మలిదశ ఉద్యమకారులను

# ప్రభుత్వం ఆదుకోవాలని జెఏసీ వినతి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ మలిదశ ఉద్యమ రాష్ట్ర సాధనలో పాల్గొన్నా తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటి చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రపుల్ రామిరెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం హైద్రాబాద్‌లో బీసీ సంక్షేమ శాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గుర్తింపుకార్డు, 250 చదరపు గజాల ఇంటి స్థలము, ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే భరించి, నెలకు 25వేల పెన్షన్ ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు వివరించారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,జెడ్పిటీసి,ఎంపిటీసీ, ఏ ఎన్నికైనా సరే కాంగ్రెస్ పార్టి గెలవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో 12 లక్షల అంచనా వ్యయంతో అంగన్వాడి భవన నిర్మాణం కు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజక వర్గంలో రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టి జెండా ఎగరాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని అన్నారు. యాసంగి పంటకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గోదావరి నీళ్ళు తెప్పించే భాద్యత నాదిఅని హామీ ఇచ్చారు. తను రైతును కాబట్టే రైతుల భాదలు నాకు తెలుసునని, తను ఎమ్మెల్యేగా గెలవకుంటే బిఆర్ఎస్ నాయకులు ఇసుక మొత్తం తరలించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చేవారని, ఈప్రాంత ప్రజలు వలసలు పోయే పరిస్థితి ఉండేదని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్ మధురమ్మ,మండల పార్టి అధ్యక్షులు లింగయ్య, మోత్కూర్ వ్యవసాయ కమిటి చైర్మన్ లింగాల నర్సిరెడ్డి,చిరంజీవి,జోజి,సైదులు,రమేష్,నాగయ్య మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఇన్స్పిరేషన్ ఉపాధ్యాయురాలు అవార్డు స్వీకరణ

బీబీనగర్,మేజర్,న్యూస్ః శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా ఉమెన్ ఇన్స్పిరేషన్‌లో మండలంలోని మగ్దుంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు నిర్మల సౌత్ ఇండియా ఉమెన్ ఇన్స్పిరేషన్ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. సౌత్ ఇండియా ఉమెన్ ఇన్స్పిరేషన్ వేడుకను పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్‌లోని లక్డికాపుల్‌లో బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో సినీ హీరోయిన్ క విత చేతుల మీదగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నిర్మల మాట్లాడుతూ తను చేసిన సేవలకు ఉత్తమ అవార్డు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు.

# హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం


### – బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః అమలు సాధ్యం కానీ హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ విమర్శించారు. సోమవారం పట్టణంలో బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, 13 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 402 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని వారి కుటుంబాలను సిఎం, మంత్రులు గానీ పరామర్శించలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, మహిళలకు తులం బంగారం, రైతులతో పాటు కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వడంలేదని విమర్శించారు. ఫించన్ల పెంపులేదని, భూమిలేని పేదలకు ఇస్తానన్న రూ.12 వేలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో హోంశాఖ మంత్రి లేకపోవడంతో శాంతిభద్రతల విషయంలో వైఫల్యం చెందారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షమైన ప్రజల పక్షాన ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ ఇంచార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని విమర్శించారు. మూడుకార్లు పూర్తయిన రైతులకు రైతుభరోసా అందలేదని విచారం వ్యక్తం చేశారు. రైతులకు రైతుభరోసా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, చిన్నబోయిన సైదులు, దొండపాటి అప్పిరెడ్డి, లింగయ్య యాదవ్, నాగండ్ల శ్రీధర్,చిత్తలూరి సైదులు,చందమల్ల జయబాబు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండల రియల్‌ఎస్టేట్ సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రవీంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రమావత్ పాండు నాయక్, గౌరవ అధ్యక్షునిగా కొణతం సత్యనారాయ ణరెడ్డి,గౌరవ సలహాదారుడిగా నాగండ్ల శ్రీధర్,ఉపాధ్యక్షుడిగా కొణతం చిన్న లచ్చిరెడ్డి, ప్రధాన కార్యద ర్శిగా బానోతు నాగునాయక్, కార్యదర్శిగా మెండె జానయ్య, ప్రచార కార్యదర్శిగా పాల్వాయి నాగయ్య, ట్రెజరీగా మహమ్మద్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులుగా కోచర్ల కుమార్, నట్టె సైదయ్య, పొనుగోటి జంగారావు, దేవులపల్లి శంకరాచారి,ఇంజమూరి చందు, మలిగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మలిగిరెడ్డి సైదిరెడ్డి, సిరికొండ ప్రేమ్‌కుమార్,



మల్లికంటి సత్యనారాయణ ఎన్నికయ్యారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాపాలన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి




బీబీనగర్,మేజర్,న్యూస్ః అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలను ప్రజలందరూ సద్వినియోగం చేసకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతున్న సందర్భంగా నేటి నుండి జనవరి 24వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మండంలోని అన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏఏ గ్రామాలలో గ్రామ సభ నిర్వహించబడునో ఆయా గ్రామాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికి రేషన్ కార్డులు సంబంధించి వివరాలు గ్రామ సభలో ముందు ఉంచబడుతాయి అని అంతేకాకుండా ఎవరైన ఏ పథకం కోసమైన లబ్ది చేకూరడం కోసం దరఖాస్తూ చేసుకోవాలని భావిస్తే వారు గ్రామ సభలోనే ప్రత్యేకంగా ఏర్పరిచిన కౌంటర్లలో వారి దరఖాస్తూ ఇచ్చి రసీదు పొందాలని కోరారు.

# మదర్ డెయిరీ ఆస్తులు అమ్మితే ఊరుకోం

### డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మదర్ డెయిరీ ఆస్తులు అమ్మితే ఊరుకోమని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలోనే పాడి రైతులు 60శాతం ఉన్నారని, ఇక్కడ 150 సోసైటీలున్నాయని పేర్కొన్నారు. అందుకే ఆలేరు పాడి రైతుల పక్షాన మథర్ డెయిరీ ఆస్తులను కాపాడేందుకు పోరాటం చేస్తామన్నారు. అంతే కాకుండా పాడి రైతులతో కలిసి కోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురి చేసి, ఇప్పుడు చైర్మన్ పదవీ దక్కాక సంస్థ భూములను అమ్మేందుకు సిద్దమయ్యారని మండిపడ్డారు. బీఆర్ఎస్ చైర్మన్ గా శ్రీకర్ రెడ్డి ఉన్నప్పుడు 95వేల లీటర్ల పాలు మార్కెటింగ్ చేస్తే.. కాంగ్రెస్ చైర్మన్ అయ్యాక 45వేల లీటర్లకు పడిపోయిందన్నారు. కాంగ్రెస్ అసమర్ధతతోనే పాల మార్కెటింగ్ పడిపోయిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వద్ద ప్రస్తావించి, విజయడైరీకి రూ. 100కోట్లు గ్రాంటు ఇచ్చినట్లు, మథర్ డెయిరీకి రూ.100కోట్ల గ్రాంట్ తీసుకు రావాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గతంలో మథర్ డైరీని ఆదుకునేందుకు నిధులు ఇచ్చారని గుర్తు చేశారు. టిడిపి హయంలో జితేందర్ రెడ్డి భూములను కొనుగోలు చేశారని, అలాంటి భూములను నూతన చైర్మన్ హయంలో మంత్రి, ఎమ్మెల్యేలు కలిసి అమ్మడానికి సిద్దమయ్యారని మండిపడ్డారు. సంస్థకు ఉన్న ఆస్తులను అమ్మితే అందులో పని చేసే పాడి రైతులు, ఉద్యోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. చట్ట విరుద్దంగా మథర్ డెయిరీ భూములను అమ్మడం కుదరదన్నారు. మథర్ డెయిరీ ఆస్తులను అమ్మాలని చూస్తే మంత్రి, ఎమ్మెల్యేలను గ్రామాల్లో పాడి రైతులు తిరగనివ్వరన్నారు. ఆలేరు పాడి రైతులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలే కానీ, భూదందాలు చేయకూడదన్నారు. గతంలో ఉన్న చైర్మన్లు కూడబెట్టిన ఆస్తులను అమ్మితే ఊరుకోమన్నారు. కాంగ్రెస్ హయంలో కొనడం లేదని, అమ్మడమే తెలుసు అన్నారు. బీఆర్ఎస్ హయంలో చైర్మన్ గా ఉన్న లింగాల శ్రీకర్ రెడ్డి రూ. 5 పాల ధర పెంచితే, కాంగ్రెస్ వచ్చాక రూ. 4 తగ్గించారన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, కర్రె వెంకటయ్య, పట్టణ సమన్వయ కర్త మిట్ట వెంకటయ్య, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోగుళ్ళ జశ్వంత్, మాసాయిపేట గ్రామ శాఖ అధ్యక్షులు బాబురావు, యూత్ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్ తదితరులున్నారు.



# రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదు

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని రైతుల పక్షాన నిరంతరం పోరాడుతామని మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయాలని చూస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, రైతుబంధు ఏవి కూడా సక్రమంగా ఇవ్వడం లేదని అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను నిరసిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈనెల 21న నల్లగొండలో రైతు మహా ధర్నాను టిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోవడం లేదని అన్నారు. ఇంతవరకు సాగునీటిని ఎక్కడా కూడా సక్రమంగా అందించడం లేదని అన్నారు. సాగులో ఉన్న భూమికే రైతుబంధు ఇస్తామంటూ రకరకాల నిబంధనలతో రైతులకు రైతుబంధు, రైతు బీమా ఎగ్గొట్టాలని ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ఈ విధంగా రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని అన్నారు. ఎక్కడా కూడా రైతుకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రైతు పండించిన పంటను కూడా గిట్టుబాటు ధరకు కొనడం లేదని అన్నారు. రైతులకు మేలు చేస్తామని అనేక రకాల హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా కూడా రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందని అన్నారు. సకాలంలో రైతుబంధు, రైతు బీమా అందాయని అన్నారు. రైతులకు అందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేశామని చెప్పుకోవడం సరైనది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎండగడతామని అన్నారు. ఇదే రకంగా ప్రభుత్వ వైఖరి ఉంటే ప్రజలు రైతులు క్షమించరని అన్నారు. ప్రధానంగా రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అడుగడుగునా అన్యాయం చేస్తుందని విమర్శించారు. తమ పార్టీ తరఫున ప్రతినిత్యం రైతుల అండగా ఉంటూ వారి తరఫున పోరాడుతామని అన్నారు. మొదటి నుంచి టిఆర్ఎస్ రైతు పక్షపాతిగా ఉందని రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. సమావేశంలో డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ గుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, శంకరయ్య, గంగుల కమలాకర్, పుట్ట మల్లేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో

# డ్రగ్స్, షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు



కోదాడ, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణ సీఐ రాము కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందుల పై, పోలీసు కళాభృందంతో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాము మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్‌సింగ్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కా పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి, యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి అని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు అని, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓపిటి వివరాలు ఇతరులకు వద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు అని మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని, అతివేగం ప్రయాణించవద్దు అని, వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపి ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించొదన్నారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హథస్సా రాణి, వైస్ ప్రిన్సపల్ అప్పారావు, ఆపరేషన్ స్మైల్ టీం ఎస్ఐ లింగయ్య, కోదాడ షీ టీం ఏఎస్ఐ కృష్ణమూర్తి, షీ టీం సిబ్బంది కానిస్టేబుల్ యాకూబ్, షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి,ఆపరేషన్ స్మైల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సామేల్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా దినపత్రికలు పని చేస్తాయని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికలు ముందు ఉంటాయన్నారు. వాస్తవాలు ప్రతిబింబించేలా వార్తలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మెంట నాగేష్, జహంగీర్, పద్మ, ప్రమీళ, శ్రీరాములు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రైతు మహాధర్నా వాయిదా

## కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేడు నల్లగొండ గడియారం సెంటర్లో కేటిఆర్ ఆధ్వర్యంలో జరిగే రైతు మహా ధర్నా కోర్టు నిర్ణయం వెలువడే వరకు వాయిదా వేయడమైనది.

# అర్ధనగ్న ప్రదర్శనతో రైతుల నిరసన

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులు నింపి రైతాగానికి సాగునీరు అందించాలని అఖిలపక్ష రైతుల జేఏసీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం గాంధీ చౌరస్తా వద్ద రైతులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉన్న గొలుసుకట్టు చెరువులను నింపి, ఒక్క రాజపేట మండలానికి తన సొంత నిధులతో చెరువులు నింపుతామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న రాజపేట మండలానికి చుక్క నీరు రాలేదని ఎద్దేవా చేశారు.ఇక్కడి ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటు పోయి, 500నుంచి 1000 ఫీట్ల వరకు బోర్లు వేసినా ఇక్కడి ప్రాంతంలో చుక్క నీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు లేక సేద్యాని యోగ్యమైన భూములు కూడా నిరుఉపయోగంగా ఉన్నాయన్నారు. రాజాపేట మండలంలోని అన్ని చెరువులు నింపి రైతులకు సాగునీరు అందించే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్, తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, చిగుల సిద్దులు, బీరయ్య, చలమలపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మూడవ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక 3వ వార్డు యందు రూ.5.00 లక్షలు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మరియు స్థానిక 4వ వార్డు యందు రూ.5.00 లక్షలు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో అంతర్గత మురికి కాలువ నిర్మాణ పనులకు గౌరవ చైర్ పర్సన్ శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించినారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ కాలంలో భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే బోనగిరి మున్సిపాలిటీ అభివృద్ధి ముందుకు సాగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతల కిష్టయ్య, నాయిని అరుణ పూర్ణచందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.కొండలరావు, అధికారులు, నాయకులు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

